ప్రచురణార్హమైన

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీలేట్ అధికారపరిధి

క్రిమినల్ అప్పీలు నెం.2269/2010

నిఖిల్ చంద్రమండల్ .... అప్పీలుదారు

వర్సెస్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ... ప్రతివాది

**తీర్పు**

**బి.ఆర్. గవాయి న్యాయమూర్తి,**

ప్రస్తుత అప్పీలు కలకత్తా హై కోర్టు 15 నవంబర్ ,2008 న ఆమోదించిన ప్రభుత్వ అప్పీలు నెం.38/1987 ను సవాలు చేస్తూ దాఖలు చేయబడినది. 31 వ తేదీ మార్చి 1987 న , నాల్గవ అడిషనల్ సెషన్స్ జడ్జి బర్ద్వాన్ (సంక్షిప్తముగా 'ట్రయల్ కోర్టు ' గా పిలువబడుతుంది) ప్రస్తుత అప్పీలుదారుని భారత శిక్షాస్మృతి లోని సెక్షన్ 302 క్రింద నేరారోపణలో నిర్దోషిగా భావించి విడుదల చేయడం జరిగింది. హై కోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన తీర్పును కొట్టివేస్తూ ప్రస్తుత అప్పీలుదారుని భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 302 క్రింద దోషిగా నిర్ధారించింది. యావజ్జీవ ఖైదు మరియు రూ.2000 /– జరిమానా, చెల్లించని పక్షంలో 6 నెలలు ఖైదు విధిస్తూ తీర్పు జారీ చేయడమైనది.

2. రికార్డు నుండి సేకరించిన సమాచారము ప్రకారం ప్రాసిక్యూషన్ వారి కేసు ఈ విధముగా ఉంది.

1983 మార్చి 11 వ తేదీన , అంబుల్ గినన్ రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న పొలంలో గుర్తు తెలియని 25 సంవత్సరాల వివాహిత మృత దేహం పడిఉందని కేతు గ్రామ్ పోలీసు స్టేషన్ లో యూ.డి.కేసు నెం.7/83 గా నమోదైనది. పదునైన ఆయుధముతో ఆ మహిళను హత్య చేసినట్లు తెలుస్తోంది. పైన పేర్కొన్న వివరాలతో పోలీసువాళ్లు దర్యాప్తు , ప్రారంభించారు. విచారణలో , అప్పీలుదారు తన భార్య(మృతురాలు) మరియు కొడుకుతో తాను లావ్ పూర్ గ్రామ పంచాయతీ నిర్వహించిన ఫుల్లార మేళాకి వెళ్ళారని ఆ తరువాత మృతురాలు మేళా నుండి కనపడకుండా పోయిందని వెల్లడైనది.

విచారణలో ముద్దాయి మాణిక్ పాల్ ( PW-10) ప్రవత్ కుమార్ మిశ్రా ( PW-11) మరియు కనాయి సిహెచ్. సహా( PW-12) ముందు అప్పీలుదారు మృతదేహం కనపడిన స్థలంలో దొరికిన భోజాలి (హత్య చేసిన ఆయుధం) తో హత్య చేశాడని నేరాన్ని అంగీకరించినట్లు వెల్లడైనది.

3. దర్యాప్తు పూర్తి ఆయిన తరువాత నిందితునిపై చార్జిషీట్ ఐ పి సి లో సెక్షన్302 క్రింద బుర్ద్వాన్ లోని చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు దాఖలు చేయబడినది. ఈ కేసుని సెషన్స్ కోర్టు కి కమ్మిటల్ చేయడం జరిగింది. నిందితుడు తన నేరాన్ని అంగీకరించకుండా విచారణ చేయమని అన్నారు. విచారణ ముగించిన తరువాత , ట్రయల్ కోర్టు 31 మార్చి 1987 తన తీర్పు మరియు ఉత్తర్వులో అప్పీలుదారుని నేరారోపణల నుండి నిర్ధోషిగా ప్రకటించింది. తద్వారా ప్రభుత్వం తీర్పును సవాలు చేస్తూ హై కోర్టు లో అప్పీలు దాఖలు చేసింది. సవాలు చేసిన తీర్పు మరియు ఉత్తర్వులను హై కోర్టు అనుమతించింది. అప్పీలుదారుని దోషిగా నిర్ధారించి పైన పేర్కొన్న శిక్షను విధించింది. అందువల్ల ప్రస్తుత అప్పీలు దాఖలు చేయడమైనది.

4. మేము అప్పీలుదారు తరపున హాజరైన న్యాయవాది శ్రీమతి రుక్సానా చౌదరి మరియు రాష్ట్రం తరపున హాజరైన న్యాయవాది శ్రీమతి ఆస్తా శర్మల వాదనలు విన్నాము.

5. శ్రీమతి చౌదరి , హై కోర్టు సహేతుకమైన తీర్పు మరియు నిర్ధోషిగా ప్రకటించే ట్రయల్ కోర్టు ఉత్తర్వులను తిరగ వ్రాయటంలో స్థూలంగా పొరపాటు చేసిందని విన్నవించారు. ఆమె ట్రయల్ కోర్టు పరస్పర విరుద్దముగా ఉన్న మానిక్ పాల్ (పి డబ్ల్యు 10) , ప్రవత్ కుమార్ మిశ్ర (పి డబ్ల్యు 11) మరియు కనాయి సిహెచ్. సహా (పి డబ్ల్యు 12) ల సాక్షాలను నమ్మలేదు. ఆమె మరల ట్రయల్ కోర్టు ముగురు సాక్షుల ముందు చేసిన అసాధారణ న్యాయిక నేరాంగీకారాన్ని నమ్మకపోవడం లో ఎటువంటి అసంబద్దత లేదని వాదించింది. ఆమె మరల , నిందితుడు నిర్ధోషిగా విడుదల అయినప్పుడు ఆ తీర్పు అసమంజమై చట్ట విరుద్దంగా లేక అసంభంగా ఉంటేకాని తీర్పులో జోక్యం చేసుకోవడం సమర్ధనీయం కాదని విన్నవించింది. అందువలన ఆమె ఈ వివాదాస్పద తీర్పు మరియు ఉత్తర్వులను రద్దు చేయమని విన్నవించారు.

6. దానికి విరుద్దంగా శ్రీమతి శర్మా , పి డబ్ల్యు 10 నుండి 12 ముందు చేసిన నేరా అంగీకార ప్రకటన నమ్మదగినదని, ఖచ్చితమైనదని కోర్టు సరిగ్గా కనుగొన్నదని , అందువలన ఈ ముగురు సాక్షుల ఖచ్చితమైన మరియు నమ్మదగ్గ వాంగ్మూలాలను నమ్మకుండా నమోదు చేయబడి నిందితుడిని నిర్ధోషిగా ప్రకటించే తీర్పు మరియు ఉత్తర్వులను హై కోర్టు సరిగ్గా త్రిప్పి కొట్టిందని పేర్కొన్నారు. ఈ

నేర అంగీకార ప్రకటనయే కాకుండా , ప్రాసిక్యూషన్ వారు అప్పీల్ దారుల నేరము చేసినప్పుడు ఉపయోగించిన ఆయుధాన్ని, రక్తపు మరకలుగల బట్టల యొక్క స్వాధీనాన్ని ఋజువు చేసారని. ఆమె పేర్కొన్నారు. ఈ యొక్క పరిస్తితులు పి డబ్ల్యు 10 to 12 ఇచ్చిన సాక్ష్యాలలో బలపరుస్తున్నారు.

7. విజ్ఞులైన న్యాయవాదుల సహాయంతో మేము మొత్తం సాక్ష్యాన్ని పరిశీలించాము.

8. నిస్సందేహంగా , ప్రస్తుత కేసు సందర్భోచిత సాక్ష్యంపై ఆధారపడింది. శరద్ బిర్ధిచంద్ శారద వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (1984) 4 యస్ సి సి 116 లో ఈ కోర్టు వెలువరించిన తీర్పులో సందర్భోచిత సాక్ష్యం పై ఆధారపడిన దోషనిర్ధారణ సృష్టికరించబడినది.

9. మేము ఉపయోగకరమైన ఆ కేసులోని అభిప్రాయలను ఉదహరిస్తున్నాము:

"153. ఈ తీర్పుని నిశితంగా పరిశీలిస్తే , ఒక నిందితుడి పై కేసు పూర్తిగా నిర్ధారించబడుతుందని చెప్పడానికి ఈ క్రింది విషయాలు నిరూపించబడాలి.

(1) ఏ పరిస్తితుల నుండి నేరారోపణ నిర్ధారణ అయిందో నిరూపించబడాలి.

ఈ కోర్టు ఆ పరిస్థితులను తప్పనిసరిగా నిరూపించబడాలి కాని నిరూపించవచ్చు అని కాదని భావిస్తుంది. ఈ యొక్క "తప్పని సరిగా" మరియు "వచ్చు" అనే పదాలకు వివరణ భౌదకమే కాకుండా చట్ట వ్యత్యాసం కూడా ఉందని శివాజీ సహబ్ రావు బొబడే . వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర [(1973) 2 యస్ సి సి 793 : 1973 యస్ సి సి (Cri) 1033 : 1973 Crl LJ 1983] లో ఈ విధంగా పేర్కొనబడినవి. [యస్ సి సి para 19, P.807 : యస్ సి సి ( Cri)p. 1047] ముద్దాయి నేరస్తుడిగా శిక్షింపజేసేప్పుడు ఖచ్చితంగా అతడు దోషిగా నిర్ధారించబడలి కాని అతడు దోషి కావచ్చు అని నిర్ధారించలేము మరియు ఖచ్చితంగా నిర్ధారించడం కావచ్చని అనడం మధ్య సుదీర్ఘ దూరం ఉంది మరియు అస్పష్టమైన ఊహాజనికమైన అభిప్రాయాలను స్పష్టమైన తిరుగులేని వాస్తవాల నుండి చేయిస్తారు.

(2) అలా నిరూపించబడిన వాస్తవాలు నిందితుని అపరాధాము యొక్క పరికల్పన తో అనుగుణం గా ఉండాలి. అంటే ఆ వాస్తవాలు నిందితుని దోషి అని తీవ్రత తివియి చెప్పాలి తప్ప ఇంటి విధమైన పరికల్పన కల తవివ్వకూడదు.

(3) ఆ పరిస్తితులు నిశ్చయత్మక స్వభావం మరియు ధోరణి కలిగి ఉండాలి.

(4) ఆ పరిస్తితులు నిరసణ చేయాని మరియు ఊహాజనికన తామె పరికల్పన లను మినహాయించారు. నిందితుని నిర్ధోశిత్వానికి అనుగుణంగా ఎటువంటి సహేతుకమైన ఆధారాన్ని వదని లేయకుండా ఉండడానికి సాక్ష్యాధారాలు పూర్తి క్రమముగా ఆ పనిని చేశాడన్న దాని చూపించిరి.

154. చెప్పాలంటే, ఈ ఐదు సువర్ణసూత్రములు సందర్భోచిత సాక్ష్యం యొక్క రుజువు యొక్క పంచశీలను రూపొందించాయి."

10. నేరాన్ని నిర్ధారించే పరిస్తితులు పూర్తిగా రుజువు చేయాలని , ఈ న్యాయస్థానం భావించింది. సంబంధిత పరిస్థితులు "తప్పక లేదా చేయాలి" మరియు "కాకూడదు" అని నిర్ధారించబడినది. "నిరూపించబడవచ్చు" మరియు "తప్పక ఉండాలి లేదా నిరూపించబడాలి" లనే వాటి మధ్య వ్యాకరణ శాస్త్రం మాత్రమే కాకుండా చట్టపరమైన వ్యత్యసం కూడా ఉందని నిర్ధారించబడినది. అలా స్తాపించబడిన వాస్తవాలు నిందితుడి అపరాధం యొక్క పరికల్పతో మాత్రమే స్థిరంగా ఉండాలి, అంటే నిందితుడు దోషి అని తప్ప మరే ఇతర పరికల్పన పై వివరించకూడదు. పరిస్థితులు నిశ్చయాత్మక స్వభావం మరియు ధోరణితో ఉండాలని మరియు నిరూపించబడలని కోరినవి మినహా సాధ్యమయ్యే ప్రతి పరికల్పనను మినహాయించాలని మరియు ఎటువంటి సహేతుకమైన కారణాన్ని వదిలివేయకుండా పూర్తి సాక్ష్యాల గొలుసు ఉండాలని నిందితుని నిర్ధోషితత్వానికి అనుగుణంగా ఎటువంటి సహేతుకమైన ఆధారాన్ని వదిలివేయకుండా మానవ సంభావ్యతలో ఆ చర్య నిందితుడి చేసి ఉండవలసి ఉంటుందని చూపాలి.

11. అనుమానం ఎంత బలంగా ఉన్న , అది సహేతుకమైన సందేహానికి అతీతంగా రుజువు చేయబడదు అనేది చట్టం యొక్క ప్రాథమిక సూత్రం. ఈ మార్గ దర్శక సూత్రాల వెలుగులో , మనం ప్రస్తుత కేసును పరిగణనలోకి తీసుకోవాలి.

12. ప్రాసిక్యూషన్ కేసు ప్రాథమికంగా మానిక్ పాల్ (పి డబ్ల్యు – 10), ప్రవత్ కుమార్ మిశ్ర (పి డబ్ల్యు – 11) మరియు కనాయి సిహెచ్. సహా (పి డబ్ల్యు -12) ముందు అప్పీల్ దారు చేసిన నేరము ఒప్పుకోలు పై ఆధారపడిఉంది.

13. ప్రాసిక్యూషన్ కేసు పూర్తిగా అదనపు జ్యుడిషియల్ ఒప్పుకోలుపై ఆధారపడి ఉందని మరియు ప్రాసిక్యూషన్ ఆ అదనపు జ్యుడిషియల్ ఒప్పుకోలు పై నిందితుడిని దోషిగా నిర్ధారించాలని

కోరినప్పుడు, ఆరోపించిన నేరాంగీకార ప్రకటన చేసిన సాక్ష్యుల సాక్ష్యం యొక్క విశ్వసనీయతను పరిశీలించడం అవసరమని ట్రయల్ కోర్టు గమనించింది.

14. పి డబ్ల్యు 10 నుండి 12 వరకు చెప్పిన సాక్ష్యం పరస్పర విరుద్దంగా ఉందని ట్రయల్ కోర్టు గుర్తించింది. ఈ సాక్షులు వైఖరిని గమనించడంలో ట్రయల్ కోర్టు సఫలీకృతమైనది. ఈ సాక్ష్యుల సాక్ష్యములో విశ్వసనీయత లేదని ట్రయల్ కోర్టు అభిప్రాయపడింది.

15. చట్ట వ్యతిరేక ఒప్పుకోలు అనేది బలహీనమైన సాక్ష్యము అనేది చట్టం శాసించిన ప్రాథమిక సూత్రం. చట్టవ్యతిరేక ఒప్పుకోలు అనుమానస్పద పరిస్తితులలో చుట్ట ముట్ట బడినప్పుడు దాని విశ్వసనీయత సందేహస్పదంగా మరి , దాని ప్రాముఖ్యతను కోల్పోతుంది మరియు ఈ యొక్క చట్టవ్యతిరేక ఒప్పుకోలు పై ఆధారపడినప్పుడు న్యాయస్థానం స్వతంత్ర సాక్ష్యము యొక్క ధృవీకరణ కోసం చూడలన్ని జాగరూకతగల సూత్రం వర్తిస్తుంది. నిస్సందేహముగా చట్టవ్యతిరేక ఒప్పుకోలు ఆధారంగా నేరము రుజువు చేయవచ్చు కాని స్వభావికంగా అది బలహీనమైన సాక్ష్యం. ఈ విషయంలో ఈ కోర్టు సహదేవన్ మరియు ఇంకొకరు వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళ్ నాడు (2012) 6 యస్ సి సి 403 లో ఇచ్చిన తీర్పును అనుసరించవచ్చు. అందులో ఈ కోర్టు ఇంతకు ముందు వెలువరించిన తీర్పులను ఉదహరిస్తు ఈ విధంగా పేర్కొంది.

"16. పైన ఉదహరించిన తీర్పులను విశ్లేషించిన తరువాత నేరస్తుని యొక్క చట్ట వ్యతిరేక ఒప్పుదల సాక్ష్యం , నేరస్తుని యొక్క నేరము రుజువు చేయుటకు ఆమోదయోగ్యమైన సాక్షంగా స్వీకరించటానికి కొన్ని నియములను అనుసరించవలసినది చెప్పవచ్చు. ఈ యొక్క సూత్రాలు ప్రాసిక్యూషన్ నేరస్తుడు చేసాడన్న చట్టవ్యతిరేక ఒప్పుకోలు పై ఎక్కువగా ఆధారపడినపుడు కేసు యొక్క సత్యసంధతను పరిశీలించడానికి న్యాయ మేధస్సుకు మార్గదర్శిగా ఉంటాయి.

(i) అదనపు న్యాయపరమైన ఒప్పుకోలు అనేది ఒక బలహీనమైన సాక్ష్యము. దీనిని న్యాయస్థానం మరింత జాగ్రత్తగా, నిశితంగా పరిశీలించాలి.

(ii) నేర అంగీకార ప్రకటన స్వచ్చంధంగా చేయబడి, సత్యసంధత కలిగి ఉండాలి.

(iii) ఇది నమ్మకాన్ని జనింపచేయాలి.

(iv) అదనపు న్యాయపరమైన ఒప్పుకోలు అనేది పూర్తి వరస క్రమంగా ఉన్న పరిస్తితులు మరియు దృవీకరించే ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యం యొక్క

సహకారము తో విశ్వసనీయతను మరియు సాక్ష్యం యొక్క విలువను పొందుతుంది.

(v) అదనపు న్యాయపరమైన ప్రకటన పైన నేరము రుజువు కావలెనన్న అది ఎటువంటి ముఖ్యమైన వైరుధ్యాలు కాని స్వాభావిక అసంభవాలు కలిగి ఉండకూడదు.

(vi) అటువంటి ఒప్పుకోలు సాక్ష్యం ఇతర సాక్ష్యాలను చట్టప్రకారం ఎలా నిరూపించాలో అలాగే నిరూపించబడాలి."

16. పైన చర్చించినట్లే పి డబ్ల్యు 10 నుండి 12 వరకు ఇచ్చిన వాంగ్మూలలు ఆధారంగా నేరము రుజువు చేసాయి అనటానికి నమ్మదగినవిగా లేదని ట్రయల్ కోర్టు భావించింది. ఈ యొక్క నిర్ధారణ వివాదాస్పదం కానప్పుడు. ఈ తీర్పులో జోక్యం కలుగచేసుకోవలసిన అవసరం లేదు.

17. రక్తపు మరకలు ఉన్న దుస్తులు , నేరానికి అప్పీలుదారు ఉపయోగించినట్లు ఆరోపించబడిన ఆయుధం కనిపెట్టడం పై హైకోర్టు డివిజన్ బెంచ్ ఆధారపడింది.

18. ట్రయల్ కోర్టు రక్తపు మరకలు మరియు ఆయుధాన్ని కనుక్కోవడం యొక్క సాక్ష్యం రెండు కారణలపై నమ్మలేదు , మొదటిగా , సాక్ష్యాధారాల చట్టము 1872 సెక్షన్ 27 ప్రకారం నిందితునికి యొక్క మహాజరు ప్రకటన లేదు. రెండవది , కత్తి అందరూ తిరిగే బహిరంగ ప్రదేశము నుండి కనుక్కోబడినది. అందువలన ట్రయల్ కోర్టు అనుసరించిన విధానము చట్ట ప్రకారంగా ఉందని భావిస్తున్నాము. అయితే మా దృష్టిలో ఉపయోగించలేని ఈ పరిస్థితిని , అదనపు న్యాయపరమైన ఒప్పుకోలు ప్రకటన యొక్క సాక్ష్యాన్ని బలపరచడానికి హై కోర్టు పరిగణనలోనికి తీసుకుంది.

19. నిర్ధోశిత్వాన్నికి వ్యతిరేకంగా చేసిన అప్పీల్ లో జోక్యం యొక్క పరిధి చాల బాగా స్పష్టీకరించబడింది. అటువంటి , నిర్ధారణ వివాదాస్పదం , లేక చట్టవ్యతిరేకము / అసంభవము కానంత వరకు అప్పీలేట్ కోర్టు ఆ తీర్పులో జ్యోక్యం కలుగ చేసుకొనుటకు అనుమతించదు.

20. ఇటీవల, రాజేశ్ ప్రసాద్ vs. స్టేట్ ఒఫ్ బిహార్ మరియు ఇంకొకరు (2022) 3 యస్ సి సి 471 లో ఈ కోర్టులోని ముగ్గురు న్యాయమూర్తుల బెంచి నిందితున్ని నిరపరాధిగా విడుదల చేసిన మునపటి తీర్పులను పరిగణలోనికి తీసుకొంది. నిందితునికి అనుకూలంగా రెండు పురో భావనలు ఉన్నాయి. మొదటది ప్రతివ్యక్తి , నేర న్యాయ శాస్త్రం యొక్క ప్రాధమిక సూత్రం ప్రకారం సదరు న్యాయస్థానం

అతనిని దోషిగా నిర్ణయించే వరకు ఆ వ్యక్తి , నిర్దోషిగా పరిగణించబడుతాడు. రెండవది నిందితుడు నిర్దోషిగా పరిగణించబడిన తరువాత అతని యొక్క నిర్దోషిత్వం మరింత బలపడటం , సమర్ధనీయ అవుతుంది. రికార్డులో ఉన్న సాక్ష్యం వలన రెండు సహితుకమైన నిర్ణయాలు (ముగింపులు) సాధ్యమయితే ట్రయల్ కోర్టు నిందితుని నిర్దోషిగా తీర్పు ఇస్తే అప్పీలేట్ కోర్టు జోక్యం చేసుకోకూడదు.

21. ట్రయల్ కోర్టు తీసుకున్న అభిప్రాయంలో ఏవిధమైన వివాదస్పదం , చట్టవిరుద్ధం అసాధ్యం లేదని కాబట్టి జోక్యం అవసరలేదని భావిస్తున్నాము. హై కోర్టు ట్రయల్ కోర్టు యొక్క హేతుబద్ధమైన తీర్పు మరియు ఉత్తర్వులలో నిందితులో నిర్ధోషిగా విడుదల చేయటంలో జోక్యం కలుగ చేసుకొని తప్పు చేసింది.

22. ఫలితంగా మేము ఈ క్రింది విధంగా ఉత్తర్వులు ఇస్తున్నాము:

( i) అప్పీల్ అనుమతించబడినది.

( ii) భారత శిక్షస్మృతి లో సెక్షన్ 302 క్రింద శిక్షార్హమైన నేరానికి అప్పీలుదారుని దోషిగా నిర్ధారిస్తూ 1987 లో ప్రభుత్వ అప్పీల్ నెం. 38 లో కలకత్తా హై కోర్టు 2008 డిసెంబర్ , 15న జారీ చేసిన వివాదాస్పద తీర్పు మరియు ఉత్తర్వు రద్దు చేయబడి ప్రక్కన పెట్టబడింది మరియు అప్పీల్ దారుని పై మోపిన నేరారోపణల నుండి నిర్ధోషిగా ప్రకటిస్తు ట్రయల్ కోర్టు 1987 మార్చి , 31వ తేదీన జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వులు దృవీకరించబడినవి.

23. అప్పీలెంట్ ను ఇంకే కేసులోనైనా అవసరం లేకుంటే వెంటనే స్వేచ్ఛనిస్తు విడుదల చేయాలి.

24. పెండింగు లో ఉన్న దరఖాస్తులు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించారు.

.............న్యాయమూర్తి
[బి.ఆర్.గవాయి]

.............న్యాయమూర్తి
[సంజయ్ కరోల్]

న్యూ ఢిల్లీ
మార్చి, 03, 2023